ప్రజాజ్యోతి

వరంగల్

ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ

గురువారం 23-10-2025 పేజీలు : 6

వరంగల్ : వానాకాలంలో పండిన ధాన్యం సేకరణకు జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసింది. ఈ సీజన్‌లో సుమారు ఆరు లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని, దానిలో మూడు లక్షల టన్నుల మేరకు కొనుగోలు కేంద్రాలకు రైతులు విక్రయిస్తారని అంచనా వేస్తున్నారు. వ్యవసాయ శాఖ, సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ తయారు చేసిన కార్యాచరణను పకడ్బందీగా అమలులో పెట్టి ధాన్యం కొనుగోళ్లను సజావుగా నిర్వహించాలని భావిస్తున్నారు. ధాన్యం కొనుగోలు చేసిన 72 గంటల్లోనే రైతుల ఖాతాల్లో డబ్బు జమ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. జిల్లాలో ఈ వానాకాలం వ్యవసాయశాఖ సమాచారం మేరకు 2,76,879 ఎకరాల్లో వరి సాగు జరిగింది. దీనిలో 1,53,787 ఎకరాల్లో దొడ్డు రకాలు, 1,23,092 ఎకరాల్లో సన్న రకాలను రైతులు సాగు చేశారు. సన్న రకాల్లో ఎకరాకు 20.23 క్వింటాళ్లు, దొడ్డురకం ఎకరాకు 22.37 క్వింటాళ్ల చొప్పున దిగుబడి వస్తుందని వ్యవసాయశాఖ అంచనా వేసింది. ఈ మేరకు 2,60,938 మెట్రిక్ టన్నుల సన్న రకాలు, 3,36,991 మెట్రిక్ టన్నుల దొడ్డు ధాన్యం దిగుబడిగా వస్తుందని భావిస్తున్నారు. జిల్లాలో దిగుబడిగా వచ్చిన 5,97,929 మెట్రిక్ టన్నుల ధాన్యంలో విత్తన పంట, రైతులు విత్తనాలుగా ఉపయోగించుకోవడానికి మినహాయించుకొనే ధాన్యం 94,493 మెట్రిక్ టన్నులు ఉంటుంది. రైతులు ఆహారం కోసం వినియోగించుకునే ధాన్యంతోపాటు ప్రైవేట్ మిల్లర్లు కొనుగోలు చేసే ధాన్యం రెండు లక్షల మెట్రిక్ టన్నుల మేరకు ఉంటుందని భావిస్తున్నారు.

# ధాన్యం సేకరణకు కార్యాచరణ



# కాకతీయుల కళావైభవంకు నిలువెత్తు నిదర్శనం రామప్ప

- ఉత్తరప్రదేశ్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ చైర్మన్ అరవింద్ కుమార్
- పంజాబ్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ చైర్మన్ విశ్వజిత్ ఖన్నా

**వెంకటాపూర్/ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):**

వరంగల్ కాకతీయుల కళా సంపదను వీక్షంచడానికి రెండు రోజుల పర్యటనలో భాగంగా బుధవారం ఉత్తరప్రదేశ్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ చైర్మన్ అరవింద్ కుమార్ దంపతులు,పంజాబ్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ చైర్మన్ విశ్వజిత్ ఖన్నా దంపతులు హన్మకొండ నక్కలగుట్టలోని హరిత కాకతీయ హెూటల్ కు విచ్చేశారు.ముందుగా వారికి ఎన్పీడీసీఎల్ డైరెక్టర్ ఆపరేషన్ టి.మధుసూదన్ పుష్పగుచ్ఛాలతో ఆహ్వానం పలికారు.అనంతరం ములుగు జిల్లా వెంకటపూర్ మండలం పాలంపేట గ్రామం లోని రామప్ప దేవాలయాన్ని ఉత్తరప్రదేశ్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ చైర్మన్ అరవింద్ కుమార్ దంపతులు పంజాబ్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ చైర్మన్ విశ్వజిత్ ఖన్నా దంపతులు సందర్శించారు.ముందుగా శ్రీ రామలింగేశ్వర స్వామిని దర్శించుకున్నారు.అనంతరం పూజారులు వారిచే శ్రీరామ లింగేశ్వరస్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

మిగతా 6లో...



## పాలకుర్తి సమస్యలను సిపిఎం రాష్ట్ర కార్యదర్శికి వివరించిన

### సిపిఎం మండల కార్యదర్శి సారయ్య

**పాలకుర్తిఅక్టోబర్22/ ప్రజా జ్యోతి /** మండలంలోని అభివృద్ధి సమస్యలను హైదరాబాదులోని సి పి ఎం రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ కి తెలిపి పరిష్కారం కోసం ప్రయత్నం చేయాలని బుధవారం సిపిఎం మండల కార్యదర్శి మాచర్ల సారయ్య తెలిపారు. వారికి తెలిపిన వివరాలు మండలం కేంద్రంలో ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలు లేవని, రిజర్వా యర్ పనులు పనులు పూర్తి కాలేదని తక్షణమే అభివృద్ధి పనులను చేపట్టేలా ప్రభుత్వ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రి తో పోస్టుమార్టం సౌకర్యం కల్పించాలని, ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా అన్ని మండలా లను కలుపుతూ బస్సు సౌకర్యం కల్పించాలని తెలిపారు.



## కేజీబీవీలో కుక్.హెడ్ కుక్. వాచ్ ఉమెన్ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

### మండల విద్యాశాఖ అధికారి ఎం. అనూరాధ

**నల్లబెల్లి/ అక్టోబర్ 22( ప్రజా జ్యోతి):**వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం కేజీబీవీ లో హెడ్ కుక్ - 1. అసిస్టెంట్ కుక్ - 1.వాచ్ ఉమెన్ - 1. పోస్టులకు అర్హులైన మహిళా అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మండల విద్యాశాఖ అధికారి అనురాధ తెలిపారు. హెడ్ కుక్ 1 పోస్ట్ పదవ తరగతి పాస్ అయి ఉండాలి. స్థానిక మండలం వారు కావాలి.వయస్సు: 18 నుండి 45 సంవత్సరాల మధ్య మహిళలు మాత్రమే అర్హులు సామూహిక వంటలో అనుభవం ఉండాలి.అసిస్టెంట్ కుక్ 1 పోస్ట్ ఏడవ తరగతి పాస్ అయి ఉండాలి స్థానిక మండలం వారు కావాలి వయస్సు: 18 నుండి 45 సంవత్సరాల మధ్య మహిళలు మాత్రమే అర్హులు సామూహిక వంటలో అనుభవం ఉండాలి. వాచ్ ఉమెన్ 1 పోస్ట్ పదవ తరగతి పాస్ అయి ఉండాలి స్థానిక మండలం వారు కావాలి వయస్సు: 18 నుండి 45 సంవత్సరాల మధ్య అనుభవం సర్టిఫికేట్ తప్పనిసరి దరఖాస్తుతో జతపరచవలసిన పత్రాలు: ఎస్ఎస్సి లేదా -7వ తరగతి మెమో, రెసిడెన్సి, స్టడీ సర్టిఫికెట్స్, ఆధార్, కులపత్రం, అనుభవ సర్టిఫికేట్, దరఖాస్తుపై ఫోటో.అభ్యర్థులు తమ దరఖాస్తులను అక్టోబర్ 25, 2025 సాయంత్రం 4.00 గంటల లోపు కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్. సునీత కు అందజేయాలని మండల విద్యాశాఖ అధికారి ఎం.అనూరాధ తెలిపారు.




## ధాన్యం కొనుగోలు మార్గదర్శకాలపై శిక్షణ శిబిరం

### డీపీఎం. దాసు.

**నల్లబెల్లి /అక్టోబర్ 22 (ప్రజా జ్యోతి):**వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల సమాఖ్య కార్యాలయంలో బుధవారంఏపీఎం.కందిక.సుధాకర్ అధ్యక్షతన వరి ధాన్యం కొనుగోలు కమిటీల నిర్వహణ మార్గదర్శకాలపై శిక్షణా కార్యక్రమం జరిగింది. డిఆర్డిఏ. నాన్‌ఫాం డీపీఎం దాసు ప్రధాన అతిథిగా పాల్గొన్నారు.ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర ప్రకారం సన్న (ఏ (గ్రేడ్) ధాన్యానికి క్వింటాలుకు రూ.2389, దొడ్డ (సీ గ్రేడ్) రకానికి రూ.2369 చెల్లింపుగా ఉండనుందని తెలిపారు. రైతులు తెచ్చే ధాన్యం తేమశాతం 17% లోపు, తాలు లేకుండా ఉండాలని సూచించారు.కొనుగోలు కేంద్రాలు ఎగువ ప్రాంతంలో, కనీసం ఒక ఎకర విస్తీర్ణం కలిగి ఉండాలని, త్రాగునీరు, టాయిలెట్, 3 ఫేజ్ విద్యుత్ సౌకర్యాలు తప్పనిసరి అని చెప్పారు. హార్వెస్టర్ మెషిన్ ఆర్పిఎం 18%-%20 లోపు ఉండేలా చూసుకోవాలని సూచించారు.అంతేకాదు గోనె సంచులు రైతు ధాన్యం తీసుకొచ్చిన తరువాత, వ్యవసాయ అధికారి టోకెన్ ఇచ్చిన తర్వాత మాత్రమే ఇవ్వాలని చెప్పారు. మహిళలు సెంటర్ నిర్వహణలో భాగస్వాములు కావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల సమాఖ్య కోశాధికారి మౌనిక, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు రజిత, సీసీ లు యాకూబ్, సాంబయ్య, వెంకట్, కవిత, సుజాతతో పాటు దుగ్గొండి, మండల ఏపీఎం ఈద రమేష్, పాల్గొన్నారు.




## ఐకెపి ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

### మార్కెట్ చైర్ పర్సన్ లావుడే మంజుల

**పాలకుర్తి అక్టోబర్ 22/ ప్రజా జ్యోతి /**

రైతులకు ఇబ్బందు లు లేకుండా కష్టపడి పండించిన వరి ధాన్యం ను ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షులు ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు ఐకెపి ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ లావుడియా మంజుల భాస్కర్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షులు గిరగాని కుమారస్వామి మండలంలోని బొమ్మెర పెద్ద తండా,ట బిఊ రాఘవాపురం, మంచుప్పుల, పెద్ద తండా ట ఎంఊ పెద్ద తండా ట కేఊ గ్రామాలలో ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ రైతులు కష్టపడి పండించిన ధాన్యమును విక్రయించడానికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యంమని, ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎవరైనా ఇబ్బంది పడితే అధికారులకు సమాచారం ఇవ్వాలని అవినీతికి పాల్పడితే వారిపై చట్ట పరమైన కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రతి కొనుగోలు కేంద్రం వద్ద తూకాల, తేమశాతం కొలిచే పరికరాలు, సక్రమంగా పనిచేయాలని చెల్లింపులు సమయానికి జరగాలని అధికారులు ఆదేశించారు.రైతు సంతోషంతో అభివృద్ధి చెందా లని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ మాజీ చైర్పర్సన్ ఎర్రబెల్లి రామారావు మాజీ ఎంపీపీ గడ్డం యాక సోమయ్య కారు పోతుల శ్రీనివాస్ ఏపీఎం చంద్రశేఖర్ వివిధ గ్రామాల ఏ ఈ ఓ , జిపిఏ లు మాజీ సర్పంచ్ లు జలగం నాగభూషణం గుగులోతు వాలు యాకాంత రావు మజ్జిగ శ్రీశైలం, నాయకు లు ఎండీ సలీం ఎండీ మదర్ ములుగురి యాకయ్య, బత్తిని సురేష్ ముసుకు శీను లాకావత్ రవి జోగు పరశురాములు సోమల లావుడియా బాలాజీ వ్యవసాయ అధికారులు ఐకేపీ సీసీలు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



## కార్తీక మహోత్సవాలకు జ్యోతి ప్రజ్వలనతో శ్రీకారం

### -రుద్రేశ్వర ఆలయంలో ఘనంగా ప్రారంభం

**హనుమకొండ, అక్టోబర్ 22 (ప్రజా జ్యోతి):**

చారిత్రాత్మక వేయి స్తంభాల రుద్రేశ్వర స్వామి దేవాలయంలో కార్తీకమాసాన్ని పురస్కరించుకొని కార్తీక మహోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉదయం 4.30 గంటలకు బ్రహ్మీ ముహూర్తంలో మంగళ వాయిద్యాల మధ్య వేదోక్తంగా ఉత్తిష్ఠ గణపతి హోమం, కుంకుమాభిషేకాలు నిర్వహించారు. అనంతరం మహాన్యాస పూర్వక పాశుపత రుద్రాభిషేకం, సామూహిక అభిషేకాలు వైభవంగా జరిపారు.ఉదయం 9 గంటలకు ఎమ్మెల్యే నాని రాజేందర్ రెడ్డి,నీలిమ దంపతులు ఆలయాన్ని దర్శించి స్వామివారి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంగళ వాయిద్యాలతో పూర్ణకుంభ స్వాగతం పలికిన అనంతరం, ఎమ్మెల్యే చేతుల మీదుగా కార్తీక మహోత్సవ జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. అనంతరం భక్తులకుతీర్థప్రసాదాలు,శేషవస్త్రాలుఅందజేశారు.ఎమ్మెల్యేనానిరాజేందర్‌రెడ్డిమాట్లాడుతూ..కార్తీకమాసం హరిహరులకు అత్యంత ప్రీతిపాత్రమైనది. ఈ మాసంలో నది స్నానం, దీపదానం, కార్తీక పురాణ పారాయణం ద్వారా అష్టైశ్వర్యాలు కలుగుతాయి. భక్తుల సౌకర్యార్థం ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసింది. క్యూలైన్‌లు, విద్యుత్ దీపాలు, మంచినీటి సరఫరా, దీపదానాల కోసం ప్రత్యేక ప్రదేశాలు ఏర్పాటు చేయడం జరిగింది. దేవాలయం ముందు భాగంలో ఇంకా అభివృద్ధి అవసరం ఉంది. 2012లో కాంగ్రెస్ ప్రభుత్వం 30 కోట్లతో అభివృద్ధి చేపట్టింది. గుడి ముందు ఇళ్ల యజమానులు ముందుకు వస్తే పరిహారం ఇచ్చి పార్కింగ్, గార్డెనింగ్ ఏర్పాట్లు చేయనున్నాం అని తెలిపారు.వేదపండితులు గంగు ఉపేందర్ శర్మ, మణికంఠ శర్మ, ప్రణవ్ శర్మ వేదోపచార పూజలనునిర్వహించారు.గంగుఉపేందర్‌శర్మమాట్లాడుతూ..కార్తీకమాసం దేవతల్లో ఐక్యత కల్పించే పవిత్ర మాసం. ఈ నెలలో శివాలయ సందర్శన, దీపదానాలు భక్తికి నూతన ఉత్సాహాన్ని నింపుతాయి అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు వెంకటేశ్వర్లు, సరళ, రవీందర్ రెడ్డి, కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.దేవాలయ ఈవో డి. అనిల్ కుమార్ కార్యక్రమాన్ని సమన్వయం చేశారు.



## రఘునాథపల్లి మండలం లో ఐకెపి సెంటర్లను ప్రారంభించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**రఘునాథపల్లి, అక్టోబర్22( ప్రజాజ్యోతి):**

రఘునాథపల్లి మండలంలోని ఖిలా షాపూర్, మంగలి బండ తండా, జాఫర్ గూడెం, వెల్ది గ్రామాలలో ఐకెపి సెంటర్లను ప్రారంభించడం జరిగింది. ప్రారంభ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అధికారులు బాధ్యతలు తీసుకోవాలని చెప్పడం జరిగింది.వర్షాలు కురుస్తున్నందున రైతులకు కావలసిన పరదాలను అందుబాటులో ఉంచాలని చెప్పడం జరిగింది. ఐకెపి సెంటర్లో ఉన్న వద్దా వడ్లు ఆరబోసుకునే వీలుగా ఉండాలని చెప్పడం జరిగింది. అలాగే మండల కేంద్రంలో ఎమ్మార్వో ఆఫీస్ నందు వనిత టీ స్టాల్ ను ప్రారంభించడం జరిగింది.అలాగే ఇందిరమ్మ ఇంటి నమూనా ఇళ్లను ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారుజోడు రాంబాబు, జిల్లా ఉపాధ్యక్షులు లింగాల జగదీశ్ చందర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ లింగాజీ, మండల అధ్యక్షులు కోళ్ల రవి గౌడ్, మార్కెట్ డైరెక్టర్ లు, ఎండి బాష్మియా, రమేష్ యాదవ్, సిద్దేశ్వర్, నాయకులు మేకల నరేందర్, లోనే శ్రావణ్ కుమార్, మల్కాపురం లక్ష్మయ్య, మంద రమేష్, కావటి భాస్కర్ యాదవ్, వెంకటేష్ యాదవ్, రాజు, గ్రామ పార్టీ అధ్యక్షులు రాస మల్ల యాదగిరి, గోనె సుధాకర్, బత్తిని మల్లేష్, గుర్రాల లక్ష్మణ్, రాపాక శ్రీనివాస్, కొయ్యడనరసయ్య, ఆర్డీవో గోపి రామ్ , ఎమ్మార్వో పని కిషోర్, ప్రభుత్వ అధికారులు,కాంగ్రెస్ మండల జిల్లా నాయకులు మహిళా సంఘం నాయకురాలు, గ్రామ శాఖ అధ్యక్షులు యువజన సంఘం నాయకులు పాల్గొనడం జరిగింది.



# ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల కు టై,బెల్టులు బహుకరించిన ఎచ్ ఎం

**పాలకుర్తి అక్టోబర్ 22/ ప్రజా జ్యోతి /**

మండలంలోని బొమ్మెర జడ్పీహెచ్ఎస్ పాఠశాలలోని 70 మంది విద్యార్థినీ విద్యార్థులకు 5000 రూపాయల విలువైన టై, బెల్టులను పాఠశాల ప్రధానో పాధ్యాయులు కూరెళ్ల మల్లారెడ్డి తన సొంత ఖర్చులతో బుధవారం బహుకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులం దరూ ప్రతిరోజు శుభ్రంగా యూనిఫామ్, షూ, టై లను ధరించి పాఠశాలకు హాజరుకావాలని , ప్రైవేటు విద్యార్థులకు ఏమాత్రం తీసిపోకుండా క్రమశిక్షణతో పాఠశాలకు హాజరై కష్టపడి చదివి పాఠశాలకు, తల్లిదండ్రు లకు మంచి పేరు తీసుకురావా లని కోరారు .ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం రామ్మోహన్ రావు



, వెంకటేశ్వర్లు, నరసింహ స్వామి ,యాకూబ్పాషా , స్వామి ,లావణ్య కుమారి , నూర్జహాన్ బేగం పాల్గొన్నారు.

# సిబ్బంది సమయ పాలన పాటించాలిలిడి ఎం హెచ్ ఓ మధుసూదన్

**ప్రజాజ్యోతి-మొగుళ్ళపల్లి:**

హాస్పిటల్ సిబ్బంది సమయ పాలన పాటించాలని లేని ఎడల శాఖ పరమైన కఠిన చర్యలు తప్పవని డి ఎం హెచ్ ఓ మధుసూదన్ అన్నారు. బుధవారం మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆస్పత్రి హాజరు పట్టికను, ఆస్పత్రిలో లేబర్ రూమ్ ,ఆయుష్రూమ్, యోగ రూమ్ లను పరిశీలించినారు.అనంతరం మొగుళ్లపల్లి ఉప కేంద్రాన్ని తనిఖీ చేసి రికార్డ్స్ పరిశీలించారు. వాక్సినేషన్ టిబి నోటిఫికేషన్ , సీజన్ వ్యాధుల గురించి ఎన్ సి డి తదితర అంశాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని



నాగరాణి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రాజేంద్రప్రసాద్ సిబ్బంది పాల్గొన్నారు.

# మిత్రుని కుటుంబానికి ఆర్థిక చేయూత

**ప్రజా జ్యోతి కొత్తపల్లి గోరి అక్టోబర్ 22:**

ఈరోజు కొత్తపల్లి గోరి మండలం చెన్నాపూర్ గ్రామానికి చెందిన కీర్తిశేషులు ఎరబాటి. మల్లాజీ తండ్రి బిక్షపతి వయస్సు 42 సంవత్సరాలు చెందిన వ్యక్తి అకస్మాత్తుగా అకాల మరణం చెందినాడు. వారి యొక్క చిన్ననాటి స్నేహితులు గ్రామ పెద్దలు అందరి సహకారంతో ఒక లక్ష రూపాయలు (100000) మల్లాజీ యొక్క కూతురు పేరు మీద పోస్ట్ ఆఫీస్ లో ఫిక్స్ డిపాజిట్ చేసి ఈరోజు వారి దశదినకర్మ కావున ఆ కార్యక్రమంలో ఆ బాండును అందజేసి వారి దాతృత్వాన్ని చాటుకున్నారు. దీనికోసం వారు "హెల్పింగ్



హాండ్స్ ఫర్ మల్లాజీ" అని ఒక వాట్సాప్ గ్రూప్ ని క్రియేట్ చేసి ఈ అమౌంట్ ని సేకరించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులు మిత్ర బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా చిన్ననాటి స్నేహితులుగ్రామస్తులు యువకులు కుల సభ్యులు మొదలగువారు ఈ దశదిన కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా మిత్ర బృందాన్ని గ్రామస్తులు ప్రశంసించారు.

# అంబేద్కర్ నేషనల్ అవార్డు కు ఎంపికైన రాజేందర్

**స్ఫూర్తి సర్వీసెస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ ఆకుల రమేష్ వెల్లడి**

**గణపురం ప్రజాజ్యోతి అక్టోబర్ 22:**

మండల కేంద్రానికి చెందిన అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు శనిగరపు రాజేందర్ అంబేద్కర్ నేషనల్ అవార్డులి కు ఎంపికైనట్లు స్ఫూర్తి సర్వీసెస్ సొసైటీ ఇండియా ఎన్జీవోస్ చైర్మన్ డాక్టర్ ఆకుల రమేష్ తెలిపారు. మండల అంబేద్కర్ యువజన సంఘం లో మండల అధ్యక్షులుగా శనిగరపు రాజేందర్ గత 10 సంవత్సరాలుగా భారత రాజ్యాంగ రచయిత ప్రపంచ మేధావి బాబా సాహెబ్ అంబేద్కర్ ఆలోచనలు సిద్ధాంతాలు ఆశయాలను కొనసాగిస్తూ కార్యక్రమాలు నిర్వహించడమే కాకుండా మృతుల కుటుంబాలకు సహాయ



సహకారాలు అందిస్తూ దళితులపై జరుగుతున్న దాడులు దౌర్జన్యాలు అవమానాలను మహిళలపై జరిగే హత్యలు, అత్యాచారాలపై ఖండిస్తూ వారికి అండగా నిలబడ్డారని వారి సేవలను గుర్తించి ఈ అవార్డు అందించడం జరిగిందని డాక్టర్ రమేష్ తెలిపారు అంబేద్కర్ నేషనల్ అవార్డుకు ఎంపికైన శనిగరపు రాజేందర్ కు నవంబర్ 5న సిటీ కల్చరల్ సెంటర్ ఆడిటోరియం ఆర్టీసీ క్రాస్ రోడ్ ముషీరాబాద్ హైదరాబాదులి లో ఈ అవార్డు అందించడం జరుగుతుందని డాక్టర్ ఆకుల రమేష్ తెలిపారు. అంబేద్కర్ నేషనల్ అవార్డును ఎంపిక చేసిన వారికి సహకరించిన వారికి రాజేందర్ కృతజ్ఞతలు తెలిపారు.

# కోటగుళ్ళ గోశాల గోమాతలకు దాన బస్తాల వితరణ

**గణపురం ప్రజాజ్యోతి అక్టోబర్ 22:**

కాకతీయుల కళా క్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ గోశాల గోమాతలకు గణపురం మండల కేంద్రానికి చెందిన తేలు రామచందర్ అరుణ దంపతుల కుమారుడైన మల్లికార్జున్ శ్రీలక్ష్మి దంపతుల కుమారుడు మన్విక్ తేజ్ జన్మదినం సందర్భంగా బుధవారం దాన బస్తాలను



అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి వారికి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు. గోశాల గోమాతలకు దానా బస్తాలను అందజేసిన దంపతులకు కోటగుళ్ళ పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.

# కొండాపురంలో 33/11 కెవి సబ్‌స్టేషన్ సిద్ధం

**గ్రామంలో తీరనున్న లో వోల్టేజీ సమస్యలు**



**నల్లబెల్లి/అక్టోబర్ 22 (ప్రజా జ్యోతి ):**

వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం కొండాపురం గ్రామంలో ఏర్పాటైన 33/11 కెవి సబ్‌స్టేషన్ నిర్మాణం పూర్తయి ప్రారంభానికి సిద్ధమైంది. ఈ సబ్‌స్టేషన్ ద్వారా గ్రామంలోని రైతులు, గృహ వినియోగదారులు సంవత్సరాలుగా ఎదుర్కొంటున్న లో వోల్టేజీ సమస్యలు పరిష్కారం కానున్నాయి.గత ప్రభుత్వంలో మంజూరైన ఈ ప్రాజెక్టు పనులు ప్రస్తుత ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి చొరవతో వేగవంతమయ్యాయి. ప్రారంభంలో భూమి అంశాల కారణంగా కొన్ని రోజులు ఆలస్యం జరిగినా, ప్రస్తుతం అన్ని నిర్మాణపనులు పూర్తి దశకు చేరుకున్నాయని.విద్యుత్ అధికారులు తెలిపారు సబ్‌స్టేషన్ పూర్తిస్థాయిలో ప్రారంభమయ్యిన వెంటనే వ్యవసాయ మోటార్లు, గృహ అవసరాలకు నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించబడుతుంది. దీంతో గ్రామస్తుల విద్యుత్ సమస్యలు గణనీయంగా తగ్గుతాయని అధికారులు వెల్లడించారు.

# పాఠశాలలను తనిఖీ చేసిన డీఈఓ సిద్ధార్థ రెడ్డి



**వాజేడు, అక్టోబర్ 22, (ప్రజాజ్యోతి):**

ములుగు జిల్లా వాజేడు మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను (డీఈఓ)జిల్లా విద్యాశాఖాధికారి ఏ.సిద్ధార్థరెడ్డి బుధవారం సందర్శించారు. పాఠశాలలో తరగతి గదులను, బోధన పద్ధతులు, విద్యార్థుల విద్యా పురోగతిని అడిగి తెలుసుకున్నారు. ప్రతి తరగతిలోని విద్యార్థులను సబ్జెక్టు వారీగా కొన్ని ప్రశ్నలను అడిగి విద్యార్థులకు సలహాలు, సూచనలు చేశారు. అనంతరం ఎం.పి.పి.ఎస్ నాగారం, యం.పి.యూ.పి.ఎస్ జగన్నాధపురం, కేజీబీవి వాజేడు పాఠశాలలను సందర్శించి పిల్లల విద్యా అభ్యసన సామర్థ్యాలను పెంపొందించాలని, ఉపాధ్యాయులు విధిగా టీచర్ డైరీలను, పాఠ్య ప్రణాళికలను రాసి అనుసరించాలని, ప్రైమరీ పాఠశాలల స్థాయిలో అభ్యసన సామాగ్రి అందించాలని, బోధనా అభ్యసన కృత్యాలను అనుసరించి బోధన చేయాలని సూచించారు. పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి పరిశుభ్రమైన వాతావరణములో రుచికరమైన భోజనాన్ని అందించాలని సూచించారు. అలాగే మండలంలోని వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు సమయపాలన పాటిస్తూ క్రమం తప్పకుండా ఎఫ్.ఆర్.ఎస్ లో హాజరు నమోదు చేయాలని అన్నారు. అంతే కాకుండా ములుగు జిల్లాలో ఎఫ్.ఆర్.ఎస్ లో వాజేడు మండలం 100 శాతం నమోదు చేసి ముందంజలో ఉందని మండల విద్యాశాఖాధికారి తేజావత్ వెంకటేశ్వర్‌రావును అభినందించారు. బడికి రాని పిల్లల జాబితా తయారుచేసి, బడి ఈడు పిల్లలందరూ బడిలో నమోదయి పైతరగతుల చదువులో కొనసాగేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉల్లాస్ సమన్వయకులు పీర్ల కృష్ణబాబు, మండల విద్యాధికారి టి.వెంకటేశ్వర రావు, స్కూల్ కాంప్లెక్సు ప్రధానోపాధ్యాయులు ఆనందరావు, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఓసిత్రి మేనేజర్, ప్రాజెక్టు ఆఫీసర్ ను మర్యాదపూర్వకముగా కలిసిన

**బస్వరాజపల్లి అజంతా యూత్ అసోసియేషన్ సభ్యులు**

**గణపురం ప్రజాజ్యోతి అక్టోబర్ 22:**
గణపురం మండలం బస్వరాజుపల్లి గ్రామంలోని అజంతా యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఓసిత్రి సింగరేణి మేనేజర్, ప్రాజెక్టు ఆఫీసర్ నీ మర్యాద పూర్వకంగా కలిసి గ్రామంలో ఉన్న సమస్యల గురించి మాట్లాడుతూ ఎల్లవేళలా గ్రామ అభివృద్ధిలో సింగరేణి యాజమాన్యం గ్రామాన్ని ముందుకు తీసుకుపోయే విధంగా తోడ్పడాలి అని అజంతా యూత్ అధ్యక్షుడు మిట్టపెల్లి అరవింద్ మాట్లాడారు ఈ కార్యక్రమంలో యూత్ వైస్ ప్రెసిడెంట్ కుక్కమూడి చిన్న కుమార్, ప్రధాన కార్యదర్శి మట్టెవాడ హరీష్, కోశాధికారి కుక్కమూడి నవీన్, కార్యదర్శి



మిట్టపెల్లి అశోక్, నవీన్,నరేష్, తిరుపతి, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# కోటగుళ్ళ కార్తీక దీపోత్సవానికి నూనె క్యాన్ల వితరణ



**గణపురం ప్రజాజ్యోతి అక్టోబర్ 22 :**

కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో నవంబర్ 5న కార్తిక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని నిర్వహించే దీపోత్సవానికి కార్తీక మాస ప్రారంభం తొలిరోజు బుధవారం గణపురం మండల కేంద్రానికి చెందిన మచ్చిక శంకరయ్య గౌడ్ కోమల దంపతులు వారి కుమారులైన అజయ్ కుమార్ అమల, కిరణ్ కుమార్ కావ్యశ్రీ, రవికుమార్ అనిత,అన్వేష్ శ్రీనిత,లతో పాటు గణపురం వాస్తవ్యులు హైదరాబాద్ లో నివాసముంటున్న దూలం తిరుపతి గౌడ్ సంజన, వడ్లకొండ శ్రీకాంత్ గౌడ్,సాత్విక దంపతులు నూనె క్యాన్లను అందజేశారు.కార్తిక దీపోత్సవానికి నూనెను అందజేసిన దంపతులకు కోటగుళ్ళ పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.

# జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తో కలిసి

# బ్రహ్మోత్సవాల వాల్ పోస్టర్ విడుదల చేసిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**లింగాల గణపురం, అక్టోబర్, 22 (ప్రజా జ్యోతి):**
మండలంలో జీడికల్ శ్రీరామచంద్రస్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని ఏర్పాట్ల పైన బుధవారం వివిధ శాఖల అధికారులతో ఆలయం వద్ద స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి, జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సమీక్షా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ వచ్చే నెల 4 వ తేదీ నుండి 17 న జరిగే బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వివిధ శాఖల అధికారులు ఏర్పాట్లు చేయాలన్నారు వచ్చే నెల 10 వ తేదీన జరిగే స్వామి కళ్యాణానికి అన్ని శాఖల అధికారులు సమన్వయము గా పని చేయాలన్నారుగుడి పక్కన ఆలయ ప్రహరీ గోడ నుండి గుండం వరకు మెట్లు,రెండు గుండాల వద్ద ఫెన్సింగ్,గ్రామం నుండి ఆలయానికి వచ్చేందుకుసీసీ రోడ్,కళ్యాణ మండపం వద్ద పిచ్చి చెట్లను తొలగింపు,ల్యాండ్ లేవలింగ్ తదితర పనులను వెంటనే చేపట్టాలన్నారు అటవీ శాఖ అధికారుల సహకారం తో స్వామి నిత్య కైంకర్యానికి పూల తోట ఏర్పాటు చేయాలని,ఆలయ సమీపం అంత నీట్ గా చేసి నీడ ను ఇచ్చే చెట్ల ను పెట్టి... పచ్చదనం తో ఆలయ పరిసరాలు ఆహ్లాదకరంగా మారేలా చేయాలన్నారు సెంట్రల్ లైటింగ్,రెడీ మెడ్ గా రెండుటాయిలెట్స్ లను అందుబాటులో పెట్టాలన్నారుశానిటేషన్ పక్కాగా జరగాలని, 24 గంటలు తాగు నీరు, విద్యుత్, మెడికల్ క్యాంపు, పోలీస్ భద్రత ఉండాలన్నారు నవంబర్ 3 వ తేదీ వరకు అన్ని పనులు అయిపోవాలన్నారుముందుజీడికల్ దేవస్థానం కి సంబంధించి మాస్టర్ ప్లాన్ తయారు చేసి శాశ్వత అభివృద్ధి పనులనుచేపట్టే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు.ప్రజల భాగస్వామ్యం కుడా ఉండాలని కోరారువివిధ శాఖల సమన్వయంతో గత జాతరను విజయవంతంగా నిర్వహించామని ప్రత్యేక దృష్టి తో ఈసారి కూడా అన్ని శాఖల అధికారులు వివిధ రకాల అభివృద్ధి పనులను చేపట్టి త్వరగా పూర్తి చేయాలన్నారు బ్రహ్మోత్సవాలు సజావుగా జరిగేందుకు జనగాం ఆర్డీవో గోపీరామ్ ని స్పెషల్ అధికారి గా నియమించామని అలాగే కంట్రోల్ రూమ్ రూమును కూడా ఏర్పాటు చేసి ఏమైనా సమస్యలు తలెత్తితే వెంటనే తగు చర్యలు తీసుకొని భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూస్తామన్నారు.సీసీ రోడ్, మెట్లు, బుష్ క్లియరెన్స్, తాత్కాలిక టాయిలెట్స్ ఏర్పాటు చేస్తామని ఎక్కువ శానిటేషన్ వర్కర్స్ పెట్టి ఆలయ పరిసరాలన్నీ పరిశుభ్రంగా ఉండేల చూడాలని డిపిఓ ని ఆదేశించారుశాశ్వతం గా కమ్యూనిటీ సానిటరీ కాంప్లెక్స్ నిర్మాణం కి కుడా చర్యలు తీసుకుంటామన్నారు. మెడికల్ సిబ్బంది,మెడిసన్స్,అంబులెన్స్ అందుబాటులో ఉండాలని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి కి తెలిపారు ఫైర్ సేఫ్టీ తీసుకోవాలని..ఎక్కువ బస్ లు తిరిగేలాఆర్టీసీ అధికారులు చూడాలని,గత జాతర సందర్భంగా శాశ్వతంగా ట్రాన్స్ఫర్మర్ఏర్పాటుచేశామన్నారుప్రోటోకల్సమస్య లురాకుండా,చైన్ స్నాచింగ్ జరగకుండా చూడాలన్నారుక్లోరినేషన్ చేస్తూ ఉండాలని, రోజుకి సార్లు టెస్ట్ చేస్తూ... తాగు నీరు ఎలాంటి కలుషితం జరగకుండా చూడాలన్నారు.ఈ కార్యక్రమం లో డీసీపీ రాజా మహేందర్ నాయక్, ఆర్డీ వో గోపిరామ్, డిపిఓ స్వరూప, ఆలయ చైర్మన్ నరసింహులు, ఆలయ కార్య నిర్వహణ అధికారి వంశీ, డైరెక్టర్ లు,విద్యుత్, ఇంజనీరింగ్, మెడికల్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# దశదిన కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ మండల నాయకులు

**గణపురం ప్రజాజ్యోతి అక్టోబర్ 22 :**
గణపురం మండలం అప్పయ్య పల్లి గ్రామంలో మాజీ ఉపసర్పంచ్ పల్లె



బోయిన సదయ్య తల్లి పల్లెబోయిన కొమరమ్మ దశదిన కర్మలో పాల్గొన్న బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మోతె కరుణాకర్ రెడ్డి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పోలుసాని లక్ష్మీనరసింహారావు మాజీ ఎంపీటీసీ మంద అశోక్ రెడ్డి అప్పయ్య పల్లి గ్రామ అధ్యక్షులు ఏలవేణి భద్రయ్య వంగరాజు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వృద్ధుడి మృతి

**గణపురం ప్రజాజ్యోతి అక్టోబర్ 22:** రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ



వృద్ధుడు మృతి చెందాడు భూపాలపల్లి మంజూర్ నగర్ కు చెందిన కూరాకుల రాజయ్య ఆర్టీసీ బస్సు ఢీ కొట్టిన ప్రమాదంలో గాయపడి మంగళవారం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈనెల 18న గణపురం మండలం కుందూరుపల్లి హనుమాన్ దేవాలయం ఎదురుగా రాత్రి 7 గంటల సమయంలో డివైడర్ దాటుతుండగా భూపాలపల్లి డిపోకు చెందిన ఆర్టిసి బస్ అతివేగంగా వచ్చి రాజయ్య ను ఢీకొట్టడంతో ఆయనకు తీవ్ర గాయాలు కాగా కుటుంబ సభ్యులు వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతున్న రాజయ్య పరిస్థితి విషమించి మంగళవారం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. తమ తండ్రి మృతిపై ఆర్టీసీ యాజమాన్యం స్పందించి న్యాయం చేయాలని రాజయ్య కుమారులు రాజు,ఓదెలు లు విజ్ఞప్తి చేశారు.

# పట్టాభి రామాలయ అభివృద్ధికి నగదు అందజేత

**గణపురం ప్రజాజ్యోతి అక్టోబర్ 22:**గణపురం మండల కేంద్రంలోని శ్రీ



పట్టాభి సీతారామచంద్రస్వామి ఆలయంలో కార్తీకమాసంలో భాగంగా మొదటి రోజు ఆలయ అర్చకులు ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగింది పూజా కార్యక్రమంలో భాగంగా బుధవారం గణపురం మండల కేంద్రానికి చెందిన మచ్చిక కోమల శంకర్ గౌడ్ కుమారులు ఆలయ అభివృద్ధికి 10.016 రూపాయలను ఆలయ కమిటికి అందజేయడం జరిగింది అదేవిధంగా ఆలయంలో కార్తీకమాస ఉత్సవాల్లో భాగంగా మొదటి రోజు ఆకాశదీపోత్సవం ప్రారంభించడం జరిగింది ఈ పూజా కార్యక్రమంలో కట్కూరి సరోజన రాజయ్య దంపతులు వారి కుమారులు కట్కూరి దీప్తి అన్వేష్ దంపతులు ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు పూజానంతరం వారు కార్తీక మాస నెల రోజులు పాటు ఆలయంలో ఆకాశ దీపానికి గాను నూనెను అందజేయడం జరిగింది.

# పాఠశాలలు ఆకస్మిక తనిఖీ

**ప్రజాజ్యోతి-మొగుళ్ళ పల్లి:**
మండలకేంద్రంలోని ఎం జె పి పాఠశాల,కొరికిశాలలోని కస్తూర్బా



పాఠశాల, గ్రామ పంచాయతీలో విలేజ్ లీగల్ కేర్ సపోర్ట్ సెంటర్ ను తెలంగాణ స్టేట్ లీగల్ సర్వీస్ అథారిటీ మెంబర్ సెక్రెటరీ,జడ్జి చిలుక మారి పంచాక్షరి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇందులో భాగంగా ఎం జె పి పాఠశాల, కస్తూర్బా పాఠశాల ప్రిన్సిపాల్ తో వంటగదులను, డైనింగ్ హాల్స్, టాయిలెట్స్, టీచింగ్ ను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడరు. పిల్లలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని మంచి నాణ్యత మైన భోజనం అందించాలని మంచి చదువు బోధించాలని స్కూల్ ప్రిన్సిపాల్ లకు సూచించారు. విద్యార్థులతో మాట్లాడుతూ భవిష్యత్తులో మీరు ఏ లక్ష్యం కోసం చూస్తున్నారో ఆ లక్ష్యం అందే వరకు పిల్లలు ఉన్నతమైన చదువులు చదివి మీ లక్ష్యాన్ని చేరుకోవాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో ఎస్సై అశోక్, పి ఎల్ వి మంగళపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఐకెపి ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

### మార్కెట్ చైర్ పర్సన్ లావుడే మంజుల

**పాలకుర్తి అక్టోబర్ 22/ ప్రజా జ్యోతి /**
రైతులకు ఇబ్బందు లు లేకుండా కష్టపడి పండించిన వరి ధాన్యం ను ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షులు ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు ఐకెపి ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ లావుడియా మంజుల భాస్కర్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షులు గిరగాని కుమారస్వామి మండలంలోని బొమ్మెర పెద్ద తండా,ట బిఊ రాఘవాపురం, మంచుప్పుల, పెద్ద తండా ట ఎంఊ పెద్ద తండా ట కేఊ గ్రామాలలో ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ రైతులు కష్టపడి పండించిన ధాన్యమును విక్రయించడానికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యంమని, ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎవరైనా ఇబ్బంది పడితే అధికారులకు సమాచారం ఇవ్వాలని అవినీతికి పాల్పడితే వారిపై చట్ట పరమైన కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రతి కొనుగోలు కేంద్రం వద్ద తూకాల, తేమశాతం కొలిచే పరికరాలు, సక్రమంగా పనిచేయాలని చెల్లింపులు సమయానికి జరగాలని అధికారులు ఆదేశించారు.రైతు సంతోషంతో అభివృద్ధి చెందా



లని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ మాజీ చైర్పర్సన్ ఎర్రబెల్లి రామారావు మాజీ ఎంపీపీ గడ్డం యాక సోమయ్య కారు పోతుల శ్రీనివాస్ ఏపీఎం చంద్రశేఖర్ వివిధ గ్రామాల ఏ ఈ ఓ , జిపిఏ లు మాజీ సర్పంచ్ లు జలగం నాగభూషణం గుగులోతు వాలు యాకాంత రావు మజ్జిగ శ్రీశైలం, నాయకు లు ఎండీ సలీం ఎండీ మదర్ ములుగురి యాకయ్య, బత్తిని సురేష్ ముసుకు శీను లాకావత్ రవి జోగు పరశురాములు సోమల లావుడియా బాలాజీ వ్యవసాయ అధికారులు ఐకేపీ సీసీలు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం కల్లుగీత కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

### -బాల్నే వెంకట మల్లయ్య

### కొడకండ్ల మండల కేంద్రంలో కేజీకేఎస్ జిల్లా 3వ మహాసభ కరపత్రం ఆవిష్కరణ

**కొడకండ్ల, అక్టోబర్ 22 (ప్రజాజ్యోతి) :**
ప్రభుత్వం కల్లుగీత కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బాల్నే వెంకటమల్లయ్య అన్నారు. బుధవారం కొడకండ్ల మండల కేంద్రంలోని గౌడ సంఘం భవనంలో కల్లుగీత కార్మిక సంఘం మండల అధ్యక్షుడు నర్మెట శేఖర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బాల్నే వెంకట మల్లయ్య పాల్గొని కల్లుగీత కార్మిక సంఘం జనగామ జిల్లా 3 వ మహాసభ కరపత్రంను ఆవిష్కరించారు. అనంతరం బాల్నే వెంకట మల్లయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల గౌడులకు 15శాతం రిజర్వేషన్స్ కల్పిస్తూ తెచ్చిన మద్యం పాలసీ వల్ల గీత కార్మికులకు ఏమి ప్రయోజనం లేదనీ, సొసైటీ టిఎఫ్ టి గ్రామాలకు ఇవ్వాలనీ, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీలు అమలు చేయాలని, ప్రమాదానికి గురైన గీత కార్మికులకు జిల్లాలో సుమారు 2. కోట్లు పెండింగులో ఉన్న ఎక్స్ గ్రేషియా డబ్బులు వెంటనే విడుదల చేయాలని, వృత్తిలో ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలనీ, కాటమయ్య సేఫ్టీ మోకులు వృత్తి చేసేవారందరికి ఇవ్వాలనీ డిమాండ్ చేశారు. ప్రమాదానికి గురై చనిపోయిన వారి కుటుంబాలకు, శాశ్వత వికలాంగులకు 10 లక్షలు, తాత్కాలిక వికలాంగులకు లక్ష చొప్పన ఎక్స్ గ్రేషియా నెల రోజుల లోపు ఇవ్వాలనీ, మెడికల్ బోర్డు విదానం తొలగించాలనీ, గీత కార్మికులకు ప్రస్తుతం ఇస్తున్న పెన్షన్ కు ఎలాంటి షరతులు లేకుండా 50 సంవత్సరాలు నిండిన ప్రతి గీత కార్మికునికి చేయూత పథకం ద్వారా 4వేలు ఇవ్వాలనీ, కల్లుగీత కార్మికులందరికి వృత్తికి ఉపయోగ పడే ద్విచక్ర వాహనాలు ఇవ్వాలనీ సూచించారు. రాష్ట్ర బడ్జెట్లో గీత కార్మికుల సంక్షేమానికి 5 వేల కోట్లు కేటాయించి టాడి కార్పోరేషన్ ని సమర్ధవంతంగా నిర్వహించాలనీ, ప్రతి సొసైటికి చెట్ల




పెంపకానికి 5 ఎకరాలు ప్రభుత్వ భూమి ఇవ్వాలని ఉన్న 560 జివో అమలు చేయాలనీ లేదా కొనివ్వాలనీ డిమాండ్ చేశారు. టిడిపి ప్రభుత్వం హయాంలో జిల్లాలో ఇచ్చిన 48 సొసైటీల భూములకు ఫెన్సింగ్ చేయించాలనీ,తాటి, ఈత, జీనుగు, ఖర్జూర తదితర కల్లునిచ్చే పొట్టి చెట్లు నాటాలనీ, నీరా,తాటి ఈత ఉత్పత్తుల పరిశ్రమలు జనగామ జిల్లా కేంద్రంలో నెలకొల్పాలనీ, గౌడ యువతీ యువకులకు ఉపాది కల్పించాలనీ, అన్నారు. అనంతరం నర్మెట శేఖర్ మాట్లాడుతూ ప్రధానంగా తాటి ఈత చెట్లు నరికిన వారిపై కఠిన చర్యలు తీసుకునే విదంగా కొత్త చట్టం తీసుకరావాలనీ, ప్రతి గ్రామంలో కమ్యూనిటీ భవనం నిర్మించి ఇవ్వాలి అన్నారు. కాంగ్రేస్ ఎన్నికల ప్రణాళికలో ప్రకటించిన విదంగా జనగాం జిల్లాకు సర్వాయి పాపన్న పేరు పెట్టాలనీ, గ్రామాలలో కల్లుగీత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యుడు పనస చంద్రమౌళి, మండల గౌరవ అధ్యక్షుడు జలగం సోమయ్య గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి పనస శ్రీనివాస్, గౌడ జన హక్కుల పోరాట సమితి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నర్మేట శ్రీనివాస్ , మామిడి మల్లయ్య, పల్లె ఉప్పలయ్య, నర్మేట శ్రీనివాస్ , నర్మేట రాము, బుర్ర వెంకన్న, టిసిఎస్ అధ్యక్షులు నల్ల మాస సమ్మయ్య, బొమ్మగాని వెంకన్న ,పనస లింగయ్యతదితరులు పాల్గొన్నారు.

# స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సాయం

**శాయంపేట, అక్టోబర్ 22 ప్రజా జ్యోతి :**
మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల, 2000– 2001 పదవ తరగతి చదివిన విద్యార్థులు తమ తోటి స్నేహితుడు కరీం పాషా తండ్రి ఇటీవల కాలంలో అనారోగ్యంతో మరణించగా మిత్రులందరు కలసి 10 వేల ఆర్థిక సాయంను అందించారు. తమ మిత్రుల కుటుంబాల్లో ఎలాంటి



అనివార్య సంఘటనలు జరిగిన తమ వంతు సహాయం అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మిత్రులు కొమ్ముల భాస్కర్, శ్రావణ్, రమేష్ , చందర్ , దేవేందర్ , రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మీడియాపై బెదిరింపులు, దాడులు సరికావు: ఈదునూరి మహేష్

### తెలంగాణ ఎస్సీ,ఎస్టీ వర్కింగ్ జర్నలిస్టుల అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు

**నెక్కొండ ఆగస్ట్ 22 (ప్రజా జ్యోతి):**
ప్రజాస్వామ్యంలో నాలుగో స్తంభంగా ఉన్న మీడియా కార్యాలయాలపై దాడి చేయడం సిగ్గుమాలిన చర్య అని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్టుల అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈదునూరి మహేష్ తెలిపారు. మంగళవారం 'నమస్తే తెలంగాణ' వరంగల్ యూనిట్ కార్యాలయంపై జరిగిన దాడిని ఆయన తీవ్రంగా ఖండించారు. ఏ రాజకీయ పార్టీ అయినా మీడియా వ్యవస్థపై బెదిరింపులకు దిగడం, కార్యాలయాలపై దాడులు చేయడం సరికాదన్నారు. సమాజంలో జరుగుతున్న పరిణామాలపై కథనాలు రాసే స్వేచ్ఛ పత్రికలకు రాజ్యాంగం కల్పించిందని ఆయన గుర్తు చేశారు. తమకు వ్యతిరేక వార్తలు వస్తే, ఆధారాలతో ఖండనలు ఇవ్వడం సరైన పద్ధతి అని, భౌతిక దాడులకు దిగడం ప్రజాస్వామ్యంలో చోటు లేదన్నారు. భావప్రకటన స్వేచ్ఛపై దాడి సరికాదని, తక్షణమే దాడికి దిగిన వారిని అరెస్టు చేసి, చట్టపరంగా చర్యలు తీసుకోవాలని, అలాగే దాడికి ఉసిగొల్పిన వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలని ఈదునూరి మహేష్ డిమాండ్ చేశారు.



## ఉమ్మడి వరంగల్ జిల్లా పత్తి, ధాన్యం, మొక్కజొన్న ప్రొక్యూర్మెంట్ స్పెషల్ ఆఫీసర్‌గా యాస్మీన్ బాషా ఐ.ఎ.ఎస్

**జనగామ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 22 (ప్రజాజ్యోతి) :** ఉమ్మడి వరంగల్ జిల్లా పత్తి, ధాన్యం, మొక్కజొన్న ప్రొక్యూర్మెంట్ స్పెషల్ ఆఫీసర్ గా యాస్మీన్ బాషా ఐ.ఎ.ఎస్ డైరెక్టర్ ఆఫ్ హార్టికల్చర్ నియామకం అయ్యారు. బుధవారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో వ్యవసాయ, ఉద్యానవన, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి, సివిల్ సప్లై, మార్కెటింగ్ తదితర శాఖల అధికారులతో అదనపు కలెక్టర్ బెన్న లోమ్ తో కలిసి రివ్యూ చేశారు. ఈ సందర్భంగా జిల్లాలో వరి ధాన్యం, పత్తి కొనుగోలుకు సంబందించిన ఏర్పాట్లను అడిగి తెలుసుకున్నారు. కొనుగోలు సజావుగా సాగేలా వివిధ శాఖల అధికారులు సమన్వయంగా పనిచేయాలన్నారు. కపాస్ కిసాన్ యాప్ కు సంబంధించిన ఫ్లెక్సీలు బ్యానర్లు రైతులకు కనబడే విధంగా ఏర్పాటు చేయలన్నారు. నూతనముగా తీసుకవచ్చిన కపాస్ కిసాన్ ఆప్ నందు స్లాట్ బుకింగ్ నమోదుపై పూర్తి స్థాయిలో అవగాహన కల్పించుటకుగాను మార్కెట్ యార్డుల యందు, కొనుగోలు కేంద్రాల వద్ద ఫ్లెక్సీ బ్యానర్ లు, గ్రామాల యందు టాం టాం, వాయిస్, విడియో రికార్డింగ్ ద్వారా విస్తృత స్థాయిలో ప్రచారం చేయాలని అధికారులను ఆదేశించారు.



## పశువులకు వ్యాధి నివారణ టీకాలు తప్పనిసరి, పశు వైద్యాధికారి సునీల్

**శాయంపేట అక్టోబర్ 22ప్రజా జ్యోతి:** పశువులకు వ్యాధులు సుఖకుండా టీకాలు వేయించాలని పశు వైద్యాధికారి డాక్టర్ సునీల్ అన్నారు. బుధవారం మండలంలోని రాజుపల్లి గ్రామంలో ఉండబడిన పశువులకు గాలి కుంట వ్యాధి సోకకుండా 125 తెల్లజాతి పశువులకు టీకాలు వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూగజీవాలు వాటి బాధలను చెప్పలేవని ముందుగానే రైతులు పశువులకు వ్యాధి నివారణ టీకాలు వేయించి ఆర్థికంగా నష్టపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజ్వల్ సంస్థ ప్రతినిధి షేక్ గౌస్, పశువైద్య సిబ్బంది రమేష్ బాబు, వి ఎల్ ఓ రవి,సదానందం, రైతులు వెంకట్రావు,బుచ్చయ్య, రవి, సాంబయ్య,చింతం బుచ్చయ్య, తిరుపతి, నవయుగ సొసైటీ డైరెక్టర్ గడ్డం రమేష్ పాల్గొన్నారు.



# కాకతీయుల కళావైభవంకు నిలువెత్తు నిదర్శనం రామప్ప

**- ఉత్తరప్రదేశ్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ చైర్మన్ అరవింద్ కుమార్**

**- పంజాబ్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ చైర్మన్ విశ్వజిత్ ఖన్నా**





**వెంకటాపూర్/ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** వరంగల్ కాకతీయుల కళా సంపదను వీక్షించడానికి రెండు రోజుల పర్యటనలో భాగంగా బుధవారం ఉత్తరప్రదేశ్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ చైర్మన్ అరవింద్ కుమార్ దంపతులు,పంజాబ్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ చైర్మన్ విశ్వజిత్ ఖన్నా దంపతులు హన్మకొండ నక్కలగుట్టలోని హరిత కాకతీయ హోటల్ కు విచ్చేశారు.ముందుగా వారికి ఎన్పీడీసీఎల్ డైరెక్టర్ ఆపరేషన్ టి.మధుసూదన్ పుష్పగుచ్ఛాలతో ఆహ్వానం పలికారు.అనంతరం ములుగు జిల్లా వెంకటపూర్ మండలం పాలంపేట గ్రామం లోని రామప్ప దేవాలయాన్ని ఉత్తరప్రదేశ్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ చైర్మన్ అరవింద్ కుమార్ దంపతులు పంజాబ్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ చైర్మన్ విశ్వజిత్ ఖన్నా దంపతులు సందర్శించారు.ముందుగా శ్రీ రామలింగేశ్వర స్వామిని దర్శించుకున్నారు.అనంతరం పూజారులు వారిచే శ్రీరామ లింగేశ్వరస్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం గైడ్ రామప్ప చరిత్రను వివరించారు.ఈసందర్భంగాచైర్మన్లుఇరువురుమాట్లాడుతూ..చారిత్రక, సంస్కృతి సంప్రదాయాలు అలనాటి వైభవాన్ని కళాత్మక శిల్పాలతో కళ్లకు కట్టినట్లు నిర్మించారని అన్నారు.ఈ అద్భుతకట్టడానికి యునెస్కో గౌరవం దక్కిందని తెలిపారు. రాతిపైచెక్కిన ఇక్కడిశిల్పాల్లో జీవకళ ఉట్టి పడుతోందని పేర్కొన్నారు.సంస్కృతి, సంప్రదాయాలు,జీవన విధానం,సాంకేతిక పరిజ్ఞానం ఇతిహాసాలు చరిత్ర ఇలా ఎన్నో అంశాలు ఇమిడి ఉన్నాయని చెప్పారు.జీవకళ ఉట్టిపడే ఇక్కడి శిల్పకళా కృతుల సౌందర్యానికిమంత్రముగ్ధులుకావాల్సిందేననికితాబిచ్చారు.రాతిస్తంభాలకు సన్నని ధారం,వెంట్రుక పట్టే రంధ్రాలు ఉండటం విశేషమని అన్నారు.ఆలయం అంతా చీకటిగా ఉన్నా గర్భగుడిలోని రామశింగేశ్వరుడి(శివలింగం) వద్ద వెలుతురు ఉంటుందని గైడ్ వివరించారని తెలిపారు. రామప్ప చెరువులో బోటులో విహరిస్తూ ప్రకృతి అందాలను ఆస్వాదించారు.ఈ కార్యక్రమంలో ఎన్పీడీసీఎల్ డిఈలు సదానందం,భాస్కర్, ఎస్ కళ్యాణ్ శేఖర్,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



# దళితుల భూముల్లో అక్రమ కట్టడాలపై ఉక్కు పాదం మోపాలి: నాగరాజ్

**దళితుల భూములను కబ్జా చేసిన వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ నమోదు చేయాలి**

**దళితుల భూములకు రక్షణ కల్పించాలి: నాగరాజ్**

**ఆక్రమణలపై అధికారులు కొరడా ఝళిపించాలి**




**కమలాపూర్ అక్టోబర్ 22 (ప్రజా జ్యోతి):** దళితుల భూముల్లో అక్రమ కట్టడాలు కడుతున్న వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి దళితుల భూములకు రక్షణ కల్పించాలని బాధితుడు ఒస్కుల నాగరాజ్ కోరారు. బుధవారం హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలో మీడియా సమావేశంలో నాగరాజ్ మాట్లాడుతూ కమలాపూర్ సర్వేనెంబర్ 35 బి లో వారసత్వంగా సంక్రమించిన భూమిని గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు ఆక్రమించుకొని తప్పుడు రిజిస్టర్ పత్రాలు చూపిస్తూ సర్వేనెంబర్ వేరొకటి వేసుకొని తమ సర్వే నెంబర్లు భూమిని ఆక్రమించుకున్నారని ఆవేదన చెందారు. న్యాయం కోసం ప్రశ్నిస్తే తన తల్లిని తనను కులం పేరుతో దూషిస్తూ అవమానాలకు గురి చేస్తున్నారని ఆవేదన చెందారు. ఉన్నతాధికారులు వెంటనే స్పందించి సుమారు 70 సంవత్సరాలుగా భూమిపై హక్కు కలిగిన మాకు న్యాయం చేయాలన్నారు. ఏలాంటి పర్మిషన్ లేకుండా అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని ఎంపీఓ, గ్రామపంచాయతీ అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని ఆవేదన చెందారు. అక్రమ నిర్మాణాలు ఆపేయాలని తన తల్లి ప్రశ్నిస్తే చెప్పుతో దాడి చేసి ఓ మహిళ నీచ పదజాలంతో దూషించిందని పోలీసులకు ఫిర్యాదు చేశామని వెంటనే వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. దళిత సామాజిక వర్గానికి చెందిన తమ భూమిని కొన్ని కుటుంబాలు ఆక్రమించుకున్నాయని వారిపై చర్యలు చేపట్టి వారిపై కూడా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ నమోదు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆమరణ నిరాహార దీక్ష చేస్తామని ఆవేదన చెందారు.

# కార్యకర్తలకు అండగా బీజేపీ పార్టీ నిలుస్తుంది

**బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి**

**దామెర, అక్టోబర్ 22 (ప్రజాజ్యోతి):** కార్యకర్తలకు అండగా బీజేపీ పార్టీ నిలుస్తుందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి తెలిపారు. దామెర మండలం ఊరుగొండ గ్రామానికి చెందిన బీజేపీ సీనియర్ నాయకులు వీసం రమణారెడ్డి తండ్రి వీసం రామచంద్రారెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, బుధవారం భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్టీ కోసం పని చేసిన కార్యకర్తలకు అండగా బిజెపి పార్టీ నిలుస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు గురిజాల శ్రీరామ్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు పావుదాల మధుకర్, మాజీ మండల అధ్యక్షులు జంగిలి నాగరాజు, మండల ప్రధాన కార్యదర్శులు సూర చందర్, గండు ముఖేష్, గండు పరుశురాం, గోగుల సమీ రెడ్డి, కార్తీక్, మహేంద్ర నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీలో యువతకే బంగారు భవిష్యత్తు

**టిపిసిసి అధ్యక్షుడిని కలిసిన యూత్ అధ్యక్షుడు మాదాసి శ్రీధర్**

**ఆత్మకూరు, అక్టోబర్ 22 (ప్రజాజ్యోతి):** కాంగ్రెస్ పార్టీ యువతకే పెద్దపీట వేస్తుందని పార్టీ కోసం పనిచేసే యువతకే బంగారు భవిష్యత్తు ఉంటుందని టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. బుధవారం ఆత్మకూరు మండలం నాగయ్య పల్లి గ్రామానికి చెందిన పరకాల నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాదాసి శ్రీధర్, కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ నాయకులు గడ్డం విష్ణువర్ధన్ మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం మహేష్ కుమార్ గౌడ్ పార్టీ బలోపేతం కోసం అంకితభావంతో పనిచేస్తున్న పరకాల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాదాసి శ్రీధర్ ను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. కష్టపడి పనిచేసే యువతకు స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రత్యేక స్థానం కల్పిస్తామని భరోసానిచ్చారు. కాంగ్రెస్ పార్టీ యువతకు పెద్దపీట వేస్తుందని అది గుర్తించి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అన్నిటిని ప్రజలకు తెలియజేస్తూ పార్టీని మరింత బలోపేతం చెయ్యాలని సూచించారు. స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయదుంబి మోగిస్తుందని యువత అభ్యర్థుల గెలుపు కోసం పనిచేయాలని సూచించారు. అలాగే యూత్ కాంగ్రెస్ నేతలకు కూడా పోటీ చేసే అవకాశాన్ని కల్పిస్తామన్నారు. పరకాల నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని మా వంతు సహాయ సహకారాలు అందిస్తామని టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ భరోసానిచ్చారు.



# భీమదేవరపల్లి లో ఉచిత వైద్య శిబిరం

**పేదలకు వైద్య సేవలో రెడ్ క్రాస్ సొసైటీ**

**హనుమకొండ రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ పెద్ది వెంకటనారాయణ గౌడ్**

**భీమదేవరపల్లి:అక్టోబర్22,(ప్రజాజ్యోతి):** పేదలకు వైద్యం అందించడంలో రెడ్ క్రాస్ సొసైటీ ముందంజలో ఉంటూ హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండల కేంద్రంలో ఉచిత వైద్య శిబిరం బుధవారం రోజున రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ పెద్ది వెంకటనారాయణ గౌడ్ మాట్లాడుతూ రెడ్ క్రాస్ హనుమకొండ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశామని సుమారుగా ఈ శిబిరంలో 200 మంది షుగర్ ,బిపి పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. ఈ వైద్య శిబిరానికి పేద ప్రజలు ఎక్కువ మంది హాజరయ్యారని ఇలాంటి కార్యక్రమాలు రెడ్ క్రాస్ సొసైటీ ముందంజలో ఉంటూ పేదలకు వైద్యం అందించడంలో ముందు వరుసలో ఉంటూ ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ముల్కనూర్ ఎస్సై రాజు హాజరయ్యారు. అనంతరం ఈ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసిన రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ పెద్ది వెంకటనారాయణ గౌడ్, వైద్యులు వైద్య సిబ్బందిని శాలువలతో భీమదేవరపల్లి కాంగ్రెస్ పార్టీ పక్షాన శాలువలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలుగూరి రాజు, ఆదరి రవీందర్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు చంద్రశేఖర్ గుప్తా, సదానందం, పోగుల శ్రీకాంత్, గుడిగందుల రాజు , నారగోని నరేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

